# శానం హరి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**కావలి పెన్ పవర్ - మే 31**

కావలి పట్టణంలోని 18, వ వార్డు ఇంచార్జ్ శానం హరి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, హాజరయ్యారు అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదగా ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు 3000 వేలు ఉన్న పెన్షన్ 4000 వేలు పెంచిన ఘనత టిడిపి ప్రభుత్వంది అన్నారు. ఒకటవ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఒక్కరోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్, తెలుగు దేశం పార్టీ నాయకులు మాలకొండయ్య, రమణయ్య, రమేష్ ,మాలి, కల్లాయ్య , తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# ఉన్నత స్థితికి చేరాలంటే శ్రమించక తప్పదు

## చిన్న ఉద్యోగాన్ని పునాదిగా మలచుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించండి.

### జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే







**కావలి పెన్ పవర్- మే 31**

యువత ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థితికి చేరాలంటే శ్రమించక తప్పదని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. శనివారం కావలిలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ మరియు సిడాప్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో 22 కంపెనీలు దాదాపు 1200 మందికి ఉద్యోగాలు కల్పించనున్నాయి. ముందుగా కాలేజీలోని మాగుంట సుబ్బరామరెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జీతం ఎంత అనేది కాకుండా ముందుగా ఉద్యోగంలో చేరాలని, ఆ తర్వాత లక్ష్యాలు సాధించేందుకు తమ వంతు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. గత ఐదు సంవత్సరాలుగా విధ్వంసమైనటువంటి పరిస్థితులలో యువత నిర్వీర్యమై ఉపాధి లేక రోడ్ల మీద తిరిగే పరిస్థితులు రావడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో భారీ పరిశ్రమలు రానున్నాయని, ఈ ఐదు సంవత్సరాల్లో 20 లక్షల మంది విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వాలనే దృఢ సంకల్పంతో యువనాయకుడు నారా లోకేష్ బాబు కృషి చేస్తూ, ఎన్నో పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొని వస్తున్నారని తెలిపారు. ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీ యాజమాన్యం ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి వాళ్ళ విద్యార్థులకు జాబ్ మేళా ద్వారా కొన్ని వందల మందికి ఉద్యోగ కల్పన చేస్తున్నారని తెలిపారు. ఈ రోజు జాబ్ మేళా నిర్వహించిన ఎంఎస్ఆర్ డిగ్రీ కాలేజీ వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ ఉన్నామని తెలిపారు. మీ కుటుంబం గర్వంగా తలెత్తుకొని తిరిగే విధంగా ఉండాలి అంటే కష్టపడక తప్పదని, కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే అదృష్టం మీ వశం అవుతుందని తెలిపారు. ఈ వయసులోనే ఎవరైతే సాధన చేసుకుంటారో, ఎవరైతే క్రమశిక్షణను అలవర్చుకుంటారో, ఎవరైతే మోటివేట్ చేసుకొని తమ జీవితానికి క్రమబద్ధంగా తమ జీవితానికి బాటలు వేసుకుంటారో వాళ్లే ముందుకు పోగలరన్నారు. కాబట్టి మీరు గమ్యం వెతుక్కోవాలి. మీ గమ్యం పర్ఫెక్ట్ గా ఉండాలన్నారు. వేసుకునే దారి సక్రమంగా ఉంటే మీ జీవితం కూడా సక్రమంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కాలేజీ ప్రిన్సిపల్ ఉమ, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధులు ఖయూమ్, సిడాప్ ప్రాజెక్ట్ ఆఫీసర్ హైమావతి, కళాశాల సిబ్బంది, నిరుద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# షాదీ మంజిల్ ఆధునీకరణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



**కావలి పెన్ పవర్- మే 31**

కావలి పట్టణంలోని 22వ వార్డు వెంగలరావు నగర్ లోని షాదీ మంజిల్ ఆధునీకరణ పనులను ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. నాయకులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలని, త్వరితగతిన పనులు పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, డిఈ సాయిరాం, తెలుగుదేశం పార్టీ నాయకులు వార్డ్ ఇంచార్జ్ ఎస్కే నాయబ్ రసూల్, మాజీ కౌన్సిలర్ ఎస్.కె మస్తాన్, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీకి భారీ షాక్

## పార్టీకి రాజీనామా చేసిన జానిగర్ల మహేంద్ర యాదవ్



**కావలి పెన్ పవర్ మే 31**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నేత, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి జానిగర్ల మహేంద్ర యాదవ్ తో పాటు మరి కొందరు మాజీ కౌన్సిలర్లు వార్డు ఇన్చార్జిలు మహేంద్ర యాదవ్. ముఖ్య అనుచరులు భారీ స్థాయిలో శనివారం వైసిపి పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మహేంద్ర లేఅవుట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జానిగర్ల మహేంద్ర యాదవ్. మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని అయితే ఇటీవల జరిగిన కొన్ని అనివార్య పరిణామాల దృష్ట్యా వైసిపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం తన వంతు కృషి చేశానని, పార్టీకి అనేక సేవలు అందించానని మహేంద్ర యాదవ్ తెలిపారు. కొన్ని వ్యక్తిగత కారణాలవల్ల తాను పార్టీకి రాజీనామా చేయాల్సి వచ్చిందని మహేంద్ర యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీహరి, తోట లావణ్య , జలదంకి మాల్యాద్రి, పల్లపు కొండలరావు, సమాధి రవి , శ్రీకాంత్, ప్రభాకర్ ,కన్నయ్య, శ్రీనివాసులు రెడ్డి, బాబురావు, కోటేశ్వరరావు, జనార్దన్ రెడ్డి, తోపాటు బారి స్థాయిలో 5, 9, 21, 32, 36, వార్డుల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్రగుంట్ల బావిలో వ్యక్తి మృతి

**సీతారాంపురం పెన్ పవర్ -మే 31**

స్థానిక గుంట మడుగు వాగు సమీపానగల ఎర్రగుంట్ల బావిలో శనివారం చేపలు పట్టేందుకు వెళ్లి రాజు గారి కాలనీ ప్రాంతంలోని మంగలి వీధికి చెందిన షేక్ మహబూబ్ బాషా(70) అనే వ్యక్తి మృతి చెందాడు స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మహబూబ్ బాషా దర్గాల వద్ద ముజావర్ గా ఉంటూ, గ్రామంలో పాత ఇనుముకి ఎర్రగడ్డలు చక్కెర మిఠాయిలు ఇచ్చే వ్యాపారం చేస్తూ అందరికీ సుపరిచితుడు. ఖాళీ సమయంలో చేపలు పట్టే అలవాటు ఉండడంతో శనివారం గాలం తీసుకుని ఇంటి నుంచి బయలుదేరి ఎర్రగుంట్ల బావి వద్దకు చేరుకున్నాడన్నారు. చేపలు పట్టే సమయంలో ప్రమాదవశాత్తు బావిలో జారిపడి మృతి చెందాడ న్నారు. సాయంత్రం సమయంలో బావిలో ఈత కొట్టేందుకు వెళ్లిన యువకులు నీళ్లపై తేలియాడుతున్న మృతదేహాన్ని చూసి మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారంతా బావి వద్దకు చేరుకుని కన్నీటి పర్యంతమయ్యారు.



# ఎన్ సి సి క్యాడట్లచే పోగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ.





**వెంకటాచలం, (పెన్ పవర్) మే 31**

10 ఆంధ్ర నావెల్ యూనిట్ ఎన్సిసి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే కమాండింగ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు కేఎన్ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల భక్తవత్సల నగర్ నెల్లూరు సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు, ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల సంతపేట థర్డ్ ఆఫీసర్ డి. పెంచలయ్య సారధ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి కార్యాలయం సంతపేట నుండి గుప్తా పార్కు వరకు అక్కడి నుండి తిరిగి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కార్యాలయం వరకు అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ వి. సుజాత పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ...... పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల సంభవించే పలు వ్యాధుల గురించి వివరించారు. జిల్లా వైద్య ఉప ఆరోగ్య అధికారి డాక్టర్ ఖాదరవల్లి మాట్లాడుతూ..... యువత పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం ఎన్సిసి సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు మాట్లాడుతూ..... యువత కళాశాల స్థాయిలో పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని విరివిగా వినియోగిస్తున్నారని తద్వారా వారి ఒళ్ళు ఇల్లు గుల్ల అవుతుందని అలాంటి పొగాకు ఉత్పత్తుల వాడటానికి యువత దూరంగా ఉండాలని మన చుట్టూ ఉన్న ప్రజలందరికీ కూడా అవగాహన కలిగించాలనే ఈ ర్యాలీని నిర్వహించామని అన్నారు. అనంతరం పొగాకు ఉత్పత్తుల వాడకానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో నిర్వహించినటువంటి అవగాహన సదస్సులో ఎన్సిసి క్యాడేట్లకు పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల సంభవించే పలు రకాల వ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి దుర అలవాట్లకు దూరంగా ఉండవలసినటువంటి ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది. కే ఎన్ ఆర్ హై స్కూల్, ఆదర్శ ఉన్నత పాఠశాల, సంత పేట, వై కే ఆర్ కళాశాల,కోవూరు, వివేకానంద డిగ్రీ కళాశాల నెల్లూరు, ఎస్ వి సి ఎన్ కళాశాల, నార్త్ రాజుపాలెం ఎన్సిసి క్యాడెట్లు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశ్వంత్, ఎం. హాసిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, నారాయణ మెడికల్ కళాశాల నర్సింగ్ స్టాఫ్ తరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో అద్భుతాలు

## వృద్ధిరేటులో జాతీయ స్థాయిలో ఏపీకి రెండో స్థానం

## సర్వేపల్లిలో రూ.121 కోట్లతో 685 అభివృద్ధి పనులు







**ముత్తుకూరు, (పెన్ పవర్) మే 31**

ముత్తుకూరు మండలం పిడతాపోలూరు, ముసునూరు వారిపాళెంలో పింఛన్ల పంపిణీ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.... సర్వేపల్లిలో 38497 మంది ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకుంటున్నారు. జూన్ 12 నుంచి వితంతువులకు మరో 2 వేలు కొత్త పింఛన్లు అందబోతున్నాము. ప్రతి నెలా ఒక్క సర్వేపల్లిలోనే రూ.16.64 కోట్లు పింఛన్ల రూపంలో పంపిణీ జరుగుతోంది. జిల్లాలో 3 లక్షల 2 వేల 608 మందికి ప్రతి నెలా 131.51 కోట్లు పింఛన్ రూపంలో అందుతోంది. పింఛన్ రూ.4 వేలలో రూ.2830 పెంచిన ఘనత చంద్రబాబు నాయుడిదే. సామాజిక పింఛన్ పథకం ఎన్టీఆర్ సృష్టే. టీడీపీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోంది. జూన్ లోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కార్యక్రమాల అమలును ప్రారంభించబోతున్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా ప్రతి రైతుకు కేంద్ర నిధులు(రూ.6 వేలు)తో కలిపి రూ.20 వేలు అందించబోతున్నాం. తల్లికి వందనం పథకం ద్వారా చదువుకునే ప్రతి బిడ్డ రూ.15 వేలు అందుకోనున్నారు. ఆగస్టు 15న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం అమలుకానుంది. వైసీపీ పాలనలో జగన్ రెడ్డి వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్-బీ శాఖలను మూసేసి బటన్ నొక్కుడు పేరుతో హడావుడి చేశారు. అంతిమంగా రాష్ట్రంతో పాటు ప్రజలు కూడా నష్టపోయారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం గాడిన పడుతోంది. తమిళనాడు తర్వాత ఏపీ జాతీయ స్థాయిలో అత్యధిక వృద్ధి రేటు సాధించడం చంద్రబాబు నాయుడు అనుభవంతోనే సాధ్యమైంది. నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రం అద్భుత ఫలితాలతో ముందుకు సాగుతోంది. వైసీపీ పాలనలో సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు నరకం చూశారు. ఈ రోజు ఎవరి ఆస్తులు వారు అనుభవించుకుంటూ ప్రశాంతంగా, స్వేచ్ఛగా జీవనం సాగిస్తున్నారు. ప్రజలకు ఎక్కడ ఇబ్బంది ఎదురైనా సహించే ప్రసక్తే లేదు. టీడీపీ కూటమి ఏడాది పాలనలో సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.121 కోట్ల నిధులతో 685 పనులు చేపట్టాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# డి .ఆర్ క్రీడా ప్రాంగణంలో ముగిసిన సమ్మర్ కోచింగ్ క్యాంపులు

## పిల్లలకు టీషర్టు స్పాన్సర్ చేసిన బి.ఎం.ఆర్.




**కావలి పెన్ పవర్ - మే 31**

కావలి పట్టణంలోని జవహర్ భారతి కళాశాల డాక్టర్ డి .ఆర్ క్రీడా ప్రాంగణం నందు మే 1 వ తేదీ నుంచి ఈనెల 31 వ తేది వరకు డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహించడం జరిగినది. ఈ కోచింగ్ క్యాంపులలో వాలీబాల్, బాల్ బ్యాట్మెంటన్, టెన్నిస్, బాస్కెట్బాల్ కు శిక్షణ ఇవ్వడం జరిగినది. శనివారం ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా పిల్లలందరికీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు టీషర్టు స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా కళాశాల పిడి డాక్టర్ పి. ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఈ యొక్క సమ్మర్ క్యాంపుల నిర్వహణకు పర్మిషన్ ఇచ్చినటువంటి కళాశాల రెక్టర్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మరియు కళాశాల కరస్పాండెంట్ వి సుధాకర్ రెడ్డి కి ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిరోజు పిల్లలకి గేమ్స్ నందు తర్ఫీదు ఇవ్వడం వారికి మెలుకువలు నేర్పించడం మరియు ప్రతిరోజు పౌష్టికాహారం ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ ఈసీ మెంబర్ మన్నేపల్లి వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్స్ , కోచ్లు, మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# మాటల ప్రభుత్వం వైసీపీ -చేతల ప్రభుత్వం టిడిపి

## పింఛన్లు పంచలేక చతికిల పడ్డ జగన్.

## 3000 నుండి 4000 పెన్షన్ పెంచి అందజేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల.





**ఉదయగిరి పెన్ పవర్ - మే 31**

మాటల ప్రభుత్వం వైసీపీ ది చేతల ప్రభుత్వం టిడిపి పార్టీది అని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం కలిగిరి మండలం వీర్నకల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, పింఛన్ దారులకు ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, సరిగ్గా సంవత్సరం క్రితం రెండు నెలలు పింఛన్ పంపిణీ చేయలేక జగన్ చతికిల పడ్డాడు అన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు మూడు వేల పింఛన్ 4000 పెంచడంతోపాటు గత మూడు నెలలది కలిపి 7000 రూపాయలు అందజేసిన ఘనత టిడిపి ప్రభుత్వందే అన్నారు. జూన్ ఒకటో తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం జరిగిందన్నారు. ఆరు నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా గుంతలు పడిన రోడ్లను బాగు చేసిన ఘనత బాబు గారిదే అన్నారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు, యువత ఉద్యోగ కల్పనకు అలుపెరగని పోరాట యోధునిగా యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు శ్రమిస్తున్నారన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తున్నారని తెలిపారు. విజన్ ఉన్న నాయకుడితో కలిసి నడిసి పయనిద్దాం. అని పిలుపునిచ్చారు. గ్రామంలో ఇద్దరు వృద్ధులు పింఛన్ రావడంలేదని తెలుపుగా, వారికి పింఛన్ అంతే విధంగా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, వెంగప నాయుడు ఎంపీడీవో ప్రత్యూష, కలిగిరి సిఐ వెంకటనారాయణ, రమణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందే సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి..







**పెన్ పవర్ గుంటూరు ఇంచార్జ్**

ప్రజల ఆశీస్సులే కూటమి ప్రభుత్వానికి శ్రీరామరక్ష ఎలాంటి అంతరాయాలు లేకుండా ముందు రోజే కొనసాగుతున్న ఫింక్షన్ ల పంపిణీ కూటమి ప్రభుత్వంలో సంక్షేమ విప్లవంసంక్షేమం - అభివృద్ధి రెండు కళ్ళుగా సుపరిపాలన పారదర్శకత , జవాబుదారీ పాలన కూటమి లక్ష్యం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం గతంలో ఎన్నడూ లేనివిధంగా స్పోజ్ పింఛన్ల పంపిణీ ఘనత కూటమి ప్రభుత్వానిదే జనసేన నగర కార్యదర్శి షేక్ మెహబూబ్ బాషా , సచివాలయం సిబ్బంది..

# రాష్ట్రాభివృద్ధి.. ప్రజల సంతోషాన్ని జగన్, ఆయన పార్టీ తట్టుకోలేకపోతున్నాయి

### విషప్రచారంపై పూర్తి పేటెంట్ రైట్స్ జగన్ వి.. వైసీపీవే.

### అబద్ధాలు, అసత్యాలతో ప్రజల్ని నమ్మించి, పబ్బం గడుపుకోవాలన్నదే ఆ పార్టీ నేతల తాపత్రయం.

### జగన్ ఇంటి పేరు విధ్వంసం ... ముద్దుపేర్లు బ్రదర్ ఆఫ్ గోబెల్స్.... కింగ్ ఆఫ్ లైస్..ఫ్రాడ్స్ ఇన్ ఎక్స్పర్ట్.

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 31:**

చిలకలూరిపేట : విధ్వంసం జగన్ ఇంటిపేరు అయితే, బ్రదర్ ఆఫ్ గోబెల్స్, కింగ్ ఆఫ్ లైస్.. ఫ్రాడ్స్ ఇన్ ఎక్స్పర్ట్ అనేవి ఆయన ముద్దుపేర్లు. రాష్ట్రాభివృద్ధిని ప్రజల సంతోషాన్నిఏమాత్రం జీర్ణించుకోలేని స్థితిలో జగన్ ఉన్నాడు.. అబద్ధాలు, అసత్యాల పునాదులపై ఏర్పడి అవినీతిలో బతికే పార్టీ వైసీపీ. అటువంటి పార్టీనాయకుల నోటివెంట నిజాలు వస్తాయనుకోవడం అత్యాశే. పింఛన్ల పంపిణీ.. రాజధాని... తిరుమల పవిత్రత..మహానాడు.. పదోతరగతి మూల్యాంకనం సహా.. ప్రతిఅంశంపైనా దుష్ప్రచారమేనా?


విషప్రచారంపై పూర్తి పేటెంట్ రైట్స్ తనకు.. తన పార్టీకే ఉన్నాయని జగన్ నిరూపిస్తున్నారు. పింఛన్ల పంపిణీ సహా... రాజధానిలో వర్షపు నీరు చేరిందని.. తిరుమలలో భక్తులకు సౌకర్యాలు లేవని.. మహానాడు ఫ్లాప్ అయిందని. పదోతరగతి మూల్యాంకనంలో తప్పులని... ఇలా జరగనవి జరిగినట్టు పనిగట్టుకొని మరీ విషప్రచారం చేయడం వైసీపీనేతలకే సాధ్యమైంది. రాష్ట్రవ్యాప్తంగా తెల్లవారుజాము నుంచే కోలాహలంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది.. వృద్ధులు.. దివ్యాంగులు సహా పింఛన్లు తీసుకుంటున్న ప్రతి ఒక్కరి ముఖాల్లో వెలుగులు. చీకట్లో బతకడం అలవాటైన వైసీపీ నేతలు ఆ వెలుగులు తట్టుకోలేక నోటికి పనిచెప్పారు. వైసీపీ సానుభూతిపరుల పించన్లు తొలగించారు.. సకాంలో పింఛన్లు ఇవ్వలేని ప్రభుత్వమంటూ పలురకాలుగా విషప్రచారం మొదలెట్టారు. అనర్హులకు పింఛన్లు ఇచ్చిన జగన్ ప్రభుత్వాన్ని కూటమిప్రభుత్వం సమర్థించాలన్నదే వైసీపీనేతల ఆలోచనా? మరోపక్క రాజధాని ప్రాంతంలో వర్షపు నీరు చేరిందని మరికొందరు.. తిరుమలలో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని టీటీడీ సరైన సౌకర్యాలుకల్పించలేదని ఇంకొందరి చెడ్డ ప్రచారం. పదో తరగతి పరీక్షలు రాసిన చిన్నారుల మనసుల్ని కూడా కలుషితం చేయడానికి వైసీపీ నేతలు వెనుకాడటం లేదు. ప్రశ్న పత్రాల దిద్దుబాటులో జరిగిన తప్పుల్ని సరిచేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని మంత్రి లోకేశ్ సంబంధిత అధికారుల్ని ఆదేశించినా వైసీపీనేతలు తృప్తిపడటం లేదు. ప్రతి అంశాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటూ, ఏదో ఒకరకంగా దుమ్మెత్తిపోయందే జగన్ కు, ఆయన పార్టీ నేతలకు పూటగడవదని, అలా చేయకుంటే తిండీనీరు కూడా వారికి రుచించవని అర్థమవుతోంది. ప్రతీది వైసీపీకి ప్రచారవస్తువే. ప్రజలు.. రాష్ట్రం.. పరిశ్రమలు.. కులం.. మతం... ఇలా. ఆఖరికి దేవుళ్లను కూడా తమ నీతిమాలిన ప్రచారానికి వాడుకోవడం జగన్ ఆయన బృందానికే చెల్లింది.



**ప్రజల్ని ఆందోళనకు గురిచేసి, వారి మనసుల్లో విషబీజాలు నాటనిదే వైసీపీనేతలకు నిద్రపట్టదు...**

వేసవి సెలవుల దృష్ట్యా పవిత్రమైన తిరుమలకు భక్తుల తాకిడి అధికంగా ఉంటే, అక్కడ వసతులు లేవని భక్తులు ఇబ్బంది పడుతున్నారన్నది వైసీపీనేతల వాదన. లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టీటీడీ యంత్రాంగం పక్కా ప్రణాళికతో చేపట్టే చర్యలు, చేస్తున్నపనులేవీ వైసీపీనేతలకు వారి తోక మీడియాకు కనిపించకపోవడాన్ని ఏమనాలి? గతంలోనూ గోశాలలో గోవులు చనిపోయాయని దుష్ప్రచారం చేసిన వైసీపీనేతలు. తాము అనుకున్నవిధంగా ప్రజలు నమ్మడం లేదని దాన్ని విడిచిపెట్టారు. ఇప్పుడు దర్శన ఏర్పాట్లపై... భక్తుల సౌకర్యాలపై బురదజల్లడం మొదలు పెట్టారు. నిత్యం ఏదో ఒక అంశంపై చిలువలు పలువలుగా ప్రచారం చేసి, ప్రజల్ని ఆందోళనకు గురిచేయందే, వారి మనసుల్లో విషబీజాలు నాటందే వైసీపీ నేతలకు నిద్రపట్టదని అర్థమవుతోంది. వైసీపీ నాయకత్వం.. ఆ పార్టీ నేతలు చౌకరబారు విమర్శలు.... కుటిల రాజకీయాలతోనే మనుగడ సాగిద్దామనుకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరు. 151 నుంచి 11కు వచ్చినా మా పద్ధతి మారదు..మా పంథా ఇలానే ఉంటుంది అంటే .. వారు.. వారి పార్టీ చివరకు ఒకటికో, రెంటికో పరిమితమై క్రమంగా రాష్ట్ర రాజకీయపటం నుంచి కనుమరగవడం ఖాయం. అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# అత్యంత వైభవముగా శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామివారి కళ్యాణం..



**వేటపాలెం, పెన్ పవర్, మే 31**

వేటపాలెం పరిధిలోని రామన్నపేట పంచాయితీ రామన్నపేట గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కళ్యాణం శనివారం ఉదయం 8 గంటలకు ఆలయ ప్రాంగణంలో అత్యంత వైభవంగా జరిగినది. ముందుగా అమ్మవారి పుట్టింటి వారైనా బులసల వారు ఆచార సాంప్రదాయములతో కూడిన పట్టు వస్త్రములు పసుపు కుంకుమలు బహుకరించడం జరిగినది. ఈ కళ్యాణంలో పాల్గొన్న దంపతులు గుంటూరు విష్ణుకుమార్ శివపార్వతి ప్రత్యేక పూజా కార్యక్రమం జరిపి కళ్యాణము చేయడం జరిగినది. కళ్యాణ అనంతరం సుమారు 1600 మందికి అన్న సంతర్పణ కార్యక్రమం కమిటీ వారిచే దాతల సహాయ సహకారాలతో ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా సాయంత్రం 6 గంటలకు రామన్నపేట పరిసర ప్రాంతాల్లో అమ్మవారి స్వామివారి ఉత్సవ విగ్రహాలతో గ్రామ ఊరేగింపు మరియు మరియు మహిళలచే కోలాట కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమంలో పుట్టింటి వారైనా బులసల రామలింగం, లక్ష్మీప్రసాదరావు, వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమల దేవి బండ్ల బాబు, బండ్ల శ్రీనివాసరావు,యారాసు అరుణ్ బాబు, నాసిక జగన్ చల్లా విజయ్ గుత్తి బాలసుబ్రమణ్యం , మహిళా మండలి అధ్యక్షులు గుమ్మడి సుశీల మాజీ ఎంపీటీసీ పిచ్చుక సునీత సబ్జా రాజ్యలక్ష్మి పిచ్చుక వెంకటేశ్వరరావు బండ్ల సురేంద్రబాబు, శ్రీనివాసరావు ఉమామహేశ్వరరావు, కిషోర్, సురేంద్రబాబు, వెంకటేశ్వర్లు బాబురావు సోమశేఖర రావు శ్రీనివాసరావు కుమారస్వామి మొదలగుమ్మ పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రముఖ నటుడు, సేవావేత్త సోనూసూద్‌ని కలిసిన మాజీమంత్రి ప్రత్తిపాటి

### ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవాకార్యక్రమాలు సోనూసూద్ కి వివరించి చిలకలూరిపేటకు ఆహ్వానించిన ఎమ్మెల్యే





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 31:**

చిలకలూరిపేట: నటనతోనే కాకుండా సేవా కార్యక్రమాలతోనూ నటుడు సోనూసూద్ ప్రజల మనసుల్లో నిలిచారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం హైదరాబాద్ లోని ట్రైడెంట్ హోటల్లో మాజీమంత్రి నటుడు సోనూసూద్ తో మర్యాదపూర్వకంగా సమావేశమై సేవా కార్యక్రమాలపై మాట్లాడారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి సోనూసూద్ కి వివరించారు. తాజాగా చిలకలూరిపేట పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వహించిన ఉచిత నేత్రవైద్య శిబిరం గురించి సోనూసూద్ కి ప్రత్తిపాటి తెలియచేశారు. వేలమందికి నేత్రవైద్యసేవలు అందించడంపై సోనూసూద్ సంతోషం వ్యక్తంచేసి, ప్రత్తిపాటిని అభినందించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఎప్పుడు స్థాపించింది.. ఇన్నేళ్లలో ఏ రకమైన కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు ఏ విధమైన సేవలు అందించిందనే వివరాల్ని ప్రత్తిపాటి ప్రజంటేషన్ ద్వారా సోనూసూద్ కి వివరించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవల్ని, నిర్వాహకులకు తన ప్రత్యేక అభినందనలు తెలియచేయాలని సోనూసూద్ ప్రత్తిపాటికి సూచించారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని కూడా ప్రత్తిపాటి నటుడు సోనూసూద్ కి తెలియచేశారు. వీలుచూసుకొని చిలకలూరి పేటకు రావాలన్న ప్రత్తిపాటి విజ్ఞప్తిపై సోనూసూద్ సానుకూలంగా స్పందించారు. మంచి కార్యక్రమం చేపట్టి, తనకు తెలియచేస్తే తప్పకుండా వస్తానని సోనూసూద్ ప్రత్తిపాటికి తెలియచేశారు.

# సర్వేపల్లిలో వైసీపీకి బిగ్ షాక్

### ఒక్కొక్కరుగా వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్న కీలకనేతలు.





**వెంకటాచలం, పెన్ పవర్ మే 31**

వెంకటాచలం మండలో టీడీపీలో చేరిన వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కోడూరు ప్రదీప్ రెడ్డి, వెంకటాచలం మండలం అనికేపల్లి సర్పంచ్ కొమరగిరి శీనమ్మ, ఎంపీటీసీ సభ్యులు మోడిబోయిన సుమతి, మేకల రమణమ్మ, పంచాయతీ వార్డు సభ్యులు పర్వతాల నిర్మల, చెవికల కిరణ్, తొలికొండ లత, గాలి వెంకటరమణయ్య, ఏకుల వెంకటరమణమ్మ, పత్రా సుబ్రహ్మణ్యం, అన్నపరెడ్డి శీనయ్య, దారా వెంకటమ్మ, మచ్చా బుజ్జమ్మ, ఉడతా వాణితో పాటు 200కి పైగా కుటుంబాలు. కోడూరు ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన ప్రతి ఒక్కరికీ ఆత్మీయ ఆహ్వానం పలికిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. వైసీపీ కీలక నేతలు టీడీపీలో చేరిక సందర్భంగా అనికేపల్లిలో భారీ ర్యాలీ. ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో సోమిరెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు.

# వావ్.. పోలవరం భామ

**మిస్ అమెరికా కిరీట ధారి**

**నాగ చంద్రిక రాణి సూపర్..**

**గూడూరు సలాం.. సలాం**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 31:**

కృష్ణా జిల్లా గూడూరు మండలం పోలవరం గ్రామానికి చెందిన యువతి అమెరికాలో తన ప్రతిభతో మన్ననలు అందుకుంటోంది. పోలవరానికి చెందిన జాగాబత్తుల దుర్గాప్రసాద్, శ్రీవల్లి దంపతుల ఏకైక కుమార్తె నాగ చంద్రికా రాణి అమెరికాలోని ఫ్లోరిడాలో ఎంఎస్ చదువుతోంది. ఈనెల 25వ తేదీన డల్లాస్‌లో తెలుగు సంఘాల ఆధ్వర్యంలో మిస్ తెలుగు యూఎస్ఏ పోటీలు నిర్వహించారు. ఈ పోటీ నాగ చంద్రికా రాణి ఎంతో ఆసక్తితో పాల్గొంది. టాలెంటెడ్ కేటగిరీలో అనేక మంది తెలుగు యువతులు పాల్గొనగా, నాగచంద్రికారాణి ఆమె ప్రథమ స్థానంలో నిలిచింది. చంద్రికారాణి ఒకటి నుంచి 10వ తరగతి వరకూ ఉయ్యూరులో, ఇంటర్, ఇంజినీరింగ్ విజయవాడలో పూర్తి చేసింది. 2023 సంవత్సరంలో ఎంఎస్ చేయడానికి అమెరికా వెళ్లిందని, ఆగస్టులో పూర్తవుతుందని ఆమె తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా నాగచంద్రికారాణిని కుటుంబసభ్యులతోపాటు బంధువులు, గ్రామస్థులు అభినందించారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 31**

చెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షలులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమా ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను ఘన సన్మానంతో పాటుగా నగదు బహుమతిని ఇవ్వడం జరిగింది. జిల్లాలోనే అత్యుత్తమ మార్కులు సాధించిన పుప్పాల బోవనేశ్వరి (589 మార్కులు) ప్రథమ బహుమతి కింద 20వేల రూపాయలు నగదు బహుమతి ఇవ్వడం జరిగింది. అదే మాదిరిగా రెండవ స్థానం సాధించిన యర్రంశెట్టి జాహ్నవి (582 మార్కులు) 15 వేల రూపాయలు ద్వితీయ బహుమతిగా ఇవ్వడం జరిగింది. అదే మాదిరిగా తృతీయ స్థానం సాధించిన కొండవీటి రేవతి(579 మార్కులు) కి పదివేల రూపాయలు నగదు బహుమతిగా ఇవ్వడం జరిగింది. రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయులు అనంత వెంకటేషన్ ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున క్యాష్ ప్రైజ్ ఇవ్వడం జరిగింది. పాఠశాల డ్రిల్ ఉపాధ్యాయులు భాష్యం ఒక్కొక్క విద్యార్థికి 1,116/- రూపాయలు ఇవ్వటం జరిగింది.పుప్పాల ధనుంజయ్ (లండన్ వాసి) తరపున సోదరుడు పుప్పాల వరప్రసాద్ మరియు అవనిగడ్డ వాస్తవ్యులు పి. యుగంధర్, పద్మావతి దంపతులు ఇరువురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల్ని అందజేయడం జరిగింది. వీటితో పాటుగా విద్యార్థులకు అవసరమయ్యే నోట్స్ లు ,అట్టలు, స్టేషనరీ సామాగ్రి వగైరా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమమునకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సిద్ధినేని సౌజన్య మరియు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఉద్దగిరి రాఘవులు పాఠశాల టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ వెంకట మురళి చేతులమీదుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 31:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం బాపట్ల పురపాలక సంఘం లోని 9వవార్డు చిల్లర గొల్లపాలెం నందు జరిగినది. గౌరవ బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు మ్యాజిస్ట్రేట్ వారైన .జె. వెంకట మురళి స్వయంగా లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారిణి పి. గ్లోరియా, డి.అర్.డి.ఏ.ప్రాజెక్ట్ అధికారి .శ్రీనివాస రావు, మునిసిపల్ కమిషనర్ .జి. రఘునాథ రెడ్డి, బాపట్ల తహసిల్దారు షేక్. సలీమా మరియు ఇతర ఉన్నతాధికారు పాల్గొన్నారు.




# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందండి - మంత్రి కొల్లు రవీంద్ర.!

**మంగినపూడి బీచ్ తీరం వద్ద వెయ్యి మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం.**

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు.**













**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 31:**

ప్రతి రోజు యోగా చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రజలను కోరారు. యోగాంధ్ర -2025 కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం మంగినపూడి బీచ్ తీరం వద్ద వెయ్యి మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు తదితరులు పాల్గొని యోగా ప్రియులను ఉత్సాహపరిచారు. పచ్చని తివాచీపై యోగ అనే ఆంగ్ల అక్షరాలతో ఏర్పాటు చేసిన అక్షరాకృతులలో కూర్చోబెట్టి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక నుండి అంతర్జాతీయ యోగా శిక్షకులు శిరీష, అదేవిధంగా మరో యోగా శిక్షకులు పోతన శాస్త్రి సూచనలు చేస్తూ ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం వారి చేత యోగాసనాలు వేయించి అందరి చేత యోగ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం మొత్తాన్ని డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. రాగి జావా, తాగునీరు, స్నాక్స్ అందించారు. కార్యక్రమం అనంతరం మంత్రి మాట్లాడుతూ యోగా విశిష్టతను ప్రజలందరికీ తెలియజేసేందుకు కార్యక్రమాలను ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అదేవిధంగా కృష్ణాజిల్లా యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. యోగ మన పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప వజ్రాయుధమని, దీనిని మన జీవన శైలిలో భాగం చేసుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చన్నారు. యోగా సాధనతో భావోద్వేగాలు సైతం మన ఆధీనంలో ఉంటాయని, తద్వారా మన ప్రశాంతత వల్ల ఇరుగుపొరుగువారు కూడా సంతోషంగా ఉంటారన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2014 జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంను ప్రారంభించడం జరిగిందన్నారు. దీని పర్యవసానంగా, యోగా ప్రాముఖ్యతను గుర్తించి యోగాను సాధన చేసేవారు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతూ వస్తున్నారన్నారు. భారతదేశ పౌరులుగా యోగాను ప్రతిరోజూ సాధన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆ రోజున విశాఖపట్నం బీచ్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో నిర్వహించనున్న యోగా కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి పాల్గొంటారన్నారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తోందన్నారు. యోగాను ఒక నెల రోజులు పాటు క్రమం తప్పకుండా సాధన చేస్తే, తర్వాత నుంచి అది నిరంతర ప్రక్రియగా మారుతుందని, ఆ లక్ష్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నెలరోజుల పాటు నిర్వహిస్తోందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఎలాంటి ఖర్చు లేకుండా ఇంటి వద్దనే ప్రతిరోజు యోగా సాధన చేయడం ద్వారా మంచి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. గత సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని క్రమం తప్పకుండా కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నానని తన వ్యక్తిగత అనుభవాన్ని ఈ సందర్భంగా పంచుకున్నారు. యోగా ద్వారా హెల్త్ కోసం చేసే ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని ఆయన చెబుతూ ప్రజలందరూ యోగాను బరువుగా భావించకుండా 21 రోజులపాటు క్రమం తప్పకుండా సాధనం చేయడం ద్వారా జీవనశైలిలో భాగమైపోతుందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో శిక్షణ పొందిన యోగా శిక్షకులను ఏర్పాటు చేశామని, ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ యోగా శిక్షకులు శిరీష చూపిన యోగ సాధన సూచనలకు సంబంధించిన వీడియోను ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకొస్తామని, ఆ వీడియోను చూస్తూ సాధన చేయవచ్చన్నారు. అవయవాలు ఉన్నంత వరకు ఆసనాలు వేద్దాం.. ప్రాణం ఉన్నంత వరకు ప్రాణాయామం చేద్దాం.. అని అందరి చేత నినాదం చేయించారు. ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి కృషి చేసిన బందరు ఆర్డిఓ, నగర మున్సిపల్ కమిషనర్, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, ఆయుష్ తదితర శాఖల అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ యోగ పట్ల మక్కువ పెంచుకోవాలని, దీని అవగాహన కోసమే రాష్ట్ర ప్రభుత్వం నెలరోజులపాటు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రయోజనం పొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చివరిగా అంతర్జాతీయ యోగా శిక్షకులు శిరీష వేదికపై పలు యోగాసనాలు వేసి ప్రజలను అబ్బురపరిచారు. ఇరువురు యోగా శిక్షకులను మంత్రి, జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, జెడ్పి సీఈవో కన్నమనాయుడు, బందరు ఆర్డిఓ కే స్వాతి, ఏఎస్పీలు సత్యనారాయణ, వివి నాయుడు, బందరు డిఎస్పి చప్పిడి రాజా, కూటమి నాయకులు బండి రామకృష్ణ, కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

**ప్రభుత్వ పరమైన ఫలాలు పొందడం మీ హక్కు.:ఎంపీడీవో హేమలతాదేవి.**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 31:**

గ్రామంలోని స్థానిక ఎస్టి కాలనీ లో శనివారం కాలనీ ప్రజలకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పౌరహక్కుల దినోత్సవం సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ఎడ్లపాడు ఎంపీడీవో హేమలతాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన లేక ఎన్నో ప్రభుత్వ పథకాలకు ఈ ప్రజలు దూరమవుతున్నారని, భారత రాజ్యాంగం నందు మీకొరకు పొందుపరచిన రిజర్వేషన్లు, ప్రత్యేకంగా కేటాయించిన పథకాలు పొందడం కూడా మీ హక్కుగా భావించాలని తెలియజేశారు. సమాజంలో జాతి,కుల,లింగ వివక్షను తొలగించడం ముఖ్య లక్ష్యంగా అవగాహన కల్పించడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని,ఈ అవగాహన కార్యక్రమంను ప్రజలందరూ ఉపయోగించుకొని అవగాహన పెంచుకోవాలి అని ఆమె తెలిపారు. అనంతరం ఉప తహసీల్దార్ అనురాధ మాట్లాడుతూ భారతదేశంలో, పౌర హక్కుల దినోత్సవాన్ని ప్రతి నెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవంగా జరుపుకుంటారు.ఇది 1955 పౌర హక్కుల రక్షణ చట్టం మరియు ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టం గురించి అవగాహన పెంచడానికి ఉద్దేశించబడింది అని తెలిపారు. అనంతరం కాలనీవాసులను ఆధార్ కార్డులు రేషన్ కార్డులు మరియు ఇళ్ల పట్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. మీ అవసరాలను అర్జీ రూపంలో తీసుకొని వచ్చిన ఎడల చట్టపరిధిలో మీకు న్యాయం చేయగలనని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ కోటేశ్వరరావు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ముప్పాళ్ళ సుబ్బారావు, పోపూరి రాఘవయ్య, గోనుగుంట్ల శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీమతి శశికళ, వీఆర్వో చారి, రఫీ,స్థానిక మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి మెరిట్ విద్యార్థినికి రూ.10వేలు నగదు ప్రోత్సాహకం అందజేత

**విద్యార్థిని ప్రవల్లికకు నగదు అందించిన ఎంఎల్ఏ బుద్ధప్రసాద్..!**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 31:**

కోడూరు ఎస్సీ కాలనీకి చెందిన పదో తరగతి మెరిట్ విద్యార్థిని బత్తుల ప్రవల్లికకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రూ.10వేలు నగదు ప్రోత్సాహకం అందించారు. అవనిగడ్డ నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యధిక మార్కులు సాధించిన ఎస్సీ విద్యార్థులకు దివిసీమ భీమ్ జీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఒకరికి రూ.10 వేలు నగదు ప్రోత్సాహం అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం 578 మార్కులు సాధించిన కోడూరు స్వతంత్ర్యపురం హైస్కూల్ విద్యార్థిని ప్రవల్లికకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చేతుల మీదుగా నగదును అందించి, దుశ్శలువా కప్పి అభినందించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుంచి దివిసీమ భీమ్ జీ అసోసియేషన్ నిర్వాహకులు పోలాబత్తిన బిపిన్ చంద్రపాల్, అధ్యక్షులు గోపాలం మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం



# పోలేరమ్మ గుడి కొలుపుల మహోత్సవం ఎమ్మెల్యే







**వేటపాలెం,పెన్ పవర్,మే 31**

వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయితీ నందు పోలేరమ్మ గుడి కొలుపుల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య. గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేశాయిపేట నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 31**

సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూ 1వ తేదీన ఆదివారం సెలవు కావడం వలన ఒక రోజు ముందుగా 31 వ తారీకునే పెన్షన్ ఇచ్చే ఆలోచన ఎంతో గర్వంగా చెప్పుకునే విషయమని నరేంద్ర వర్మ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడం సంతోషదాయకమని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. ఒకరోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్న ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని పెన్షన్దారులు తెలియజేస్తున్నారన్నారు. 31వ తేదీనే పెన్షన్ తీసుకుంటున్న అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మందపాటి ఆంద్రీయ , ఫరీద, అల్లం గోపి,వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుట్టుబోయిన రమేష్ మరియు అదికారులు,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఊపాధి నీధులు ద్వూరినియెగం చేస్తున్నా ఆరోపణలతో విధుల నుండి తోలగింపు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 31**

ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేస్తున్నా ఆరోపణలతో మచిలీపట్నం మడలం రుద్రవరం గ్రామపంచాయతీ పనికి ఆహారంఫధకంలో ఫీల్ ఆసిస్టెంట్ గా పనిచేయుచున్నా కంచర్ల గణేష్ /తండ్రి కంచర్ల బిక్ష పనికి ఆహారం పధకం ప్రభుత్వ ధనము దుర్వినియోగము పరచినట్లుగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు పిర్యాదు విషయమై విచరణ జరుపుటకు అసిస్టెంట్ ప్రజెక్ట్ డైరెక్టర్ కంకిపాడు క్లస్టర్ వారిని విచారణాధికారిగా ఏపిఓ మచిలీపట్నం మండలం వారిని ప్రెజెంటింగ్ ఆధికారిగా నియమించుచూ సమచారం అందజేయగా సదరు సమచారము పై ఫీల్ అసిస్టెంట్ కంచర్ల గణేష్ గ్రామ పంచాయతీ వారి నుండి వచిన్న అభియోగములు వాస్తమని నీవేదికలో పెర్కొని యున్నందున్న వారిని విధుల నుండి తొలగించించూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే







**వేటపాలెం,పెన్ పవర్,మే 31**

వేటపాలెం మండలంలో దేశాయిపేట, వేటపాలెం పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ 1వ తేదీన ఆదివారం సెలవు కావడం వలన ఒక రోజు ముందుగా 31 వ తారీకునే పెన్షన్ ఇచ్చే ఆలోచన ఎంతో గర్వంగా చెప్పుకునే విషయమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడం సంతోషదాయకమని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. ఒకరోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్న ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని పెన్షన్దారులు తెలియజేస్తున్నారన్నారు. 31వ తేదీనే పెన్షన్ తీసుకుంటున్న అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదికారులు,తెలుగుదేశం జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపై దద్దరిల్లిన మున్సిపాలిటి

### 34లక్షల అవినీతిలో నాటి మంత్రి, మంత్రి మరిది పాత్ర

### తాను ఏ తప్పు చేయలేదని చైర్మన్ రఫాని వివరణ













**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 31:**

చిలకలూరిపేట: మున్సిపాలిటి పరిధిలో జరిగిన రూ. 34 లక్షల అవినీతి, మున్సిపల్ ఉద్యోగులపై చర్యలు, చైర్మన్ భావోద్వేగ ప్రసంగం కౌన్సిల్ సభ్యుల ఆరోపణల నడుమ శనివారం నిర్వహించిన మున్సిపల్ సమావేశం ఆద్యాంతం హాట్‌హాట్‌గా కొసాగింది. మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన పురపాలక సంఘ సాధారణ సమావేశం నిర్వహించారు.

**అవినీతిపై తీవ్ర వాగ్యాదం...**

మున్సిపాలిటిలో జరిగిన అవినీతిలో నాటి మంత్రి విడదల రజిని, ఆమె మరిది విడదల రజిని ప్రమేయం ఉందని పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి ఆరోపణలు చేశారు. ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి చేతివాటానికి 15మంది పర్మినెంట్ ఉద్యోగులు బలయ్యారని ఆరోపించారు. ఈ విషయం వైసీపీకి చెందిన వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ రోపణలు పై సరైనవి కాదని.... ఉద్యోగి గంగ భవాని చేసిన అవినీతి కి మాజీ మంత్రి రజీని,గోపి కి ఏంటి సంబంధం లేదన్నారు. ఈ విషయంపై కౌన్సిలర్ జాలాది సుబ్బారావు కలగజేసుకుంటూ అవినీతి వెనుక వారి పాత్ర ఉన్న వాస్తవమేనని తెలిపారు. ఈ విషయంపై సమావేశంలో తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. అవినీతి జరగలేదని నిరూపిస్తే రాజీనామా చేసేందుకు సిద్ధమని కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి సవాలు విసిరారు. ఇదే విషయంపై వైసీపీ కౌన్సిలర్ కోట్యానాయక్ మాట్లాడుతూ ఈ అవినీతి చైర్మన్‌కు తెలిసే జరిగిందని, తీవ్ర ఆరోపణలకు దిగారు. బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ వార్డు కౌన్సిలర్‌గా ఉన్న తనకే అవినీతి గురించి తెలిసి గతంలో మున్సిపల్ సమావేశంలో ప్రస్తావించానని, ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తికి ఇంతటి అవినీతి జరిగిన విషయం తెలియదంటే ఎలా నమ్మాలి అని ప్రశ్నించారు. మునిసిపల్ ప్రతిపక్ష నాయకులు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికార పక్షానికి చెందిన వారు ఏది చెప్తే అదే చేశారు తప్పితే చైర్మన్ కి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఈ విషయమై కమిషనర్ మాట్లాడుతూ 2021 మే నుండి 2023 జూన్ వరకు సుమారు 34 లక్షలు అవినీతి జరిగిందని, జమ చేయవలసిన నిధులు గంగా భవాని చేత కట్టిస్తామని, త్వరలోనే అరెస్ట్ చేయిస్తామని తెలిపారు.

**తండ్రి సన్నిధికి నీరు ఆపలేదు..**

వేలాది మంది ప్రజలు హాజరయ్యే పట్టణంలోని దైవసన్నిదికి మున్సిపాలిటీ తాగునీటి నిలుపుదల చేయడం దారుణమని , గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని కాదని నీరు ఎందుకు నిలుపుదల చేశారని వైసీపీ కౌన్సిలర్ కోట్యా నాయక్ ప్రశ్నించారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు సమాధానం ఇస్తూ రెండు రోజుల పాటు సాంకేతిక సమస్య తలెత్తి నీటి పట్టణంలోని పండరీపురంలో సైతం నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని, రెండు రోజులు నీరు సరఫరా చేయలేమని చెప్పామని, దాన్ని రాజకీయం చేయడం శోచనీయమన్నారు. ఇప్పటికీ తండ్రి సన్నిదికి తాగునీరు అందజేస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై కౌన్సిలర్ జలాది సుబ్బారావు కల్పించుకొని అసలు తండ్రికి సన్నిదికి మున్సిపాలిటి నుంచి నీరు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. టీడీపీ కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గణపవరానికి సైతం ఆ రెండు రోజులు ట్యాంకర్లు పంపలేదని గుర్తు చేశారు.

**విలీన గ్రామాల సమస్యలు పట్టించుకోవాలి..**

మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విలీన గ్రామాలైన గణపవరం, మానుకొండ వారి పాలెం, పసుమర్రు గ్రామాలు పంచాయతీలో ఉన్నాయని అంటున్నారని, మూడు వార్డులకు మార్చి నెలలో జరిగిన బడ్జెట్ సమావేశంలో నిధులు ఎందుకు కేటాయించారని, విద్యుత్తు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు జరిగి ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ మూడు గ్రామాల అభివృద్ధి కి విడదలైన నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. చిలకలూరిపేట కు చెందిన మరుగునీరు గణపవరం గ్రామాన్ని ముంచేత్తుతుందని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ పి శ్రీ హరిబాబు మాట్లాడుతూ ప్రస్తుతం ఈ వార్డుల సమస్య కోర్టు పరిధిలో ఉంది కాబట్టి, ఆ సమస్య తేలిన తర్వాత సమస్యలు పరిష్కరిస్తామని కమిషనర్ అన్నారు. టీడీపీకి మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గతం నుంచి తాము మాజీ ఇంటి నిర్మాణం కోసం కాల్వలను అతిక్రమించి నిర్మాణాలు చేశారని ఆరోపిస్తున్నా.. దీనిపై స్పందించటం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై పూర్తి సర్వే నిర్వహించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

**తాను డబ్బులు ఇస్తా.. తన పేరుతో ఆర్చ్ నిర్మించండి..**

ఎజెండాలోని 20వ అంశంపై కో అపన్స్ సభ్యుడు మస్తాన్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. చిలకలూరిపేట ప్రజలకు ఎన్నో సేవలు అందించిన మైలవరపు గుండయ్య పేరుతో అర్చ నిర్మాణం చేస్తే తనకు అభ్యంతరం లేదని, కాని వారి బంధువులు పేరుతో అర్చ్ నిర్మాణాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు కోసం మున్సిపాలిటీకి చెందిన రూ. 6.50 లక్షలు వెచ్చించటం సరికాదని, తాను డబ్బులు ఇస్తాను తన పేరుపైన కూడా అర్చ్ నిర్మిస్తారా అని ప్రశ్నించారు. ఈ అంశాన్ని తదుపరి సమావేశంలో చర్చిద్దామని చైర్మన్ రఫాని వాయిదా వేశారు.

**తానే ఏ తప్పు చేయలేదు..**

మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని బావోద్వంతో మాట్లాడారు. ఒక సందర్బంలో మీడియాపై కూడా తన అక్కసు వెళ్లగక్కారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తమని చైర్మన్ గా కొనసాగమని చెప్పారని, అవినీతిలో తన పాత్ర లేదని, కావాలనే కొంతమంది దురుద్దేశంతో ఆపాదించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వెల్లడించారు. కావాలంటే ఖరాన్‌పై ప్రమాణం చేసి నిజం చెబుతున్నానని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో కనీసం మున్సిపల్ ఆస్తులు తనఖా పెట్టిన విషయం కూడా అతనకు తెలియదని చెప్పారు. కౌన్సిల్ సభ్యులు సమావేశం ముగించాలని కోరటంతో పూర్తిగా మాట్లాడకుండానే సమావేశం ముగించారు.

## ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు సాగాలి

### ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ -కోట రాంబాబు ఆధ్వర్యంలో నూతన వాటర్ ట్యాంకర్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెన్ పవర్ మే 31**

ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం కోడూరులోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద పార్టీ టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు ఆధ్వర్యంలో జేకే ఇన్ఫ్రా ఉచిత త్రాగునీటి పంపిణీ వాటర్ ట్యాంకరును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఐదు వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ట్రాక్టరుకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి త్రాగునీటి సరఫరాకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా తొలిరోజు మండల పరిధిలోని ఉల్లిపాలెం, హంసలదీవి ఎస్టీ కాలనీలకు తాగునీరు అందచేశారు. కార్యక్రమంలో ఏపీ అగ్నికుల క్షత్రియ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, జనసేన మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, టీడీపీ అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ లంకె భాస్కరరావు, మాజీ ఎంపీపీలు పెద్ది భాస్కరరావు, మాచర్ల భీమయ్య, పార్టీ నాయకులు శీలం అశ్విన్ కుమార్, అన్నపరెడ్డి వెంకటస్వామి, బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, అడపా రాంబాబు, కొల్లి వెంకటేశ్వరరావు (చినబాబు), బండ్రెడ్డి హరి, బాదర్ల లోలాక్షు నాయుడు, బొందలపాటి వీరబాబు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, గుడివాక శివరావు, పూతబోయిన కరుణకుమార్, బచ్చు శ్రీహరి, టీసీ అధ్యక్షులు బడే భావన్నారాయణ, ఇజ్జినేని శివాజీ, యానాది మహానాడు జిల్లా నాయకులు మంగళగిరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కాగిత రామారావు, రేపల్లె పిచ్చేశ్వరరావు, సూదాని నందగోపాల్, కోట సుబ్బారావు, యర్రంశెట్టి దామోదర్, కడవకొల్లు రంగా, జరుగు వెంకటేష్, జరుగు పోతురాజు, బచ్చు వెంకటేష్, అప్పికట్ల వినోద్, తోట అశోక్, సురేంద్ర, కోట రాంబాబు, గుడిసేవ సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ బడే వీరబాబు, పరిసే నాగమల్లేశ్వరరావు, నాగం బాపయ్య, యలవర్తి గోపీ, జరుగు ఆదినారాయణ, కడవకొల్లు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నూతన మహిళా సభ్యులకు సభ్యత్వ గుర్తింపు కార్డులను కోట రాంబాబు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అతిథులను కోట రాంబాబు ఘనంగా సత్కరించారు.

## క్వారీలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

### నాదెండ్ల పోలీసులు ఈ మృతదేహాన్ని గుర్తించారు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 31:**

గ్రామంలోని క్వారీ గుంతలో మృతదేహం లభ్యం కావడంతో, ఇది ఆత్మహత్యా లేక హత్య చేసి క్వారీలో పడేశారా అనే కోణంలో ఎస్ఐ పుల్లారావు బృందం విచారణ చేపట్టింది. ఈ ఘటన మూడు రోజుల క్రితం జరిగి ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

### ప్రభుత్వ పరమైన ఫలాలు పొందడం మీ హక్కు.:ఎంపీడీవో హేమలతాదేవి.

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 31**

యడ్లపాడు: గ్రామంలోని స్థానిక ఎస్టి కాలనీ లో శనివారం కాలనీ ప్రజలకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పౌరహక్కుల దినోత్సవం సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ఎడ్లపాడు ఎంపీడీవో హేమలతాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన లేక ఎన్నో ప్రభుత్వ పథకాలకు ఈ ప్రజలు దూరమవుతున్నారని, భారత రాజ్యాంగం నందు మీకొరకు పొందుపరచిన రిజర్వేషన్లు, ప్రత్యేకంగా కేటాయించిన పథకాలు పొందడం కూడా మీ హక్కుగా భావించాలని తెలియజేశారు. సమాజంలో జాతి,కుల,లింగ వివక్షను తొలగించడం ముఖ్య లక్ష్యంగా అవగాహన కల్పించడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని,ఈ అవగాహన కార్యక్రమంను ప్రజలందరూ ఉపయోగించుకొని అవగాహన పెంచుకోవాలి అని ఆమె తెలిపారు. అనంతరం ఉప తహసీల్దార్ అనురాధ మాట్లాడుతూ భారతదేశంలో, పౌర హక్కుల దినోత్సవాన్ని ప్రతి నెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవంగా జరుపుకుంటారు.ఇది 1955 పౌర హక్కుల రక్షణ చట్టం మరియు ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టం గురించి అవగాహన పెంచడానికి ఉద్దేశించబడింది అని తెలిపారు. అనంతరం కాలనీవాసులను ఆధార్ కార్డులు రేషన్ కార్డులు మరియు ఇళ్ల పట్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. మీ అవసరాలను



అర్జీ రూపంలో తీసుకొని వచ్చిన ఎడల చట్టపరిధిలో మీకు న్యాయం చేయగలనని చెప్పారు.